క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



హైదరాబాద్‌లో ఎమ్మెల్యేతో నాయకులు

నాగారం : నాగారం మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాగారం గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, చిప్పలపల్లి మల్సూర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మంగడుడ్ల దశరథ, చిప్పలపల్లి మధు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

అర్వపల్లి : పశువులకు ఈ సీజన్‌లో వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందించే టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్ కోరారు. మండల పరిధిలోని తిమ్మాపురంలో మంగళవారం 178పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓ కేఎస్ఎస్.పద్మ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బీరవోలు వాసుదేవరెడ్డి, సిబ్బంది యాకయ్య, యాదగిరి రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కు ఆహ్వాన పత్రిక అందజేత



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో బుధవారం జరిగే పెద్ద మైసమ్మ పండుగకు రావాలని కోరుతూ పెద్ద మైసమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం తిరుమలగిరిలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వడ్డే వెంకయ్య, ఈదుల కిరణ్‌కుమార్, మేడి మల్లేష్, దర్శనం శేఖర్, మహేందర్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ మామిడి అనిత, తదితరులు

పెన్‌పహాడ్ : తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదిశల చాటిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని జెడ్పీటీసీ మామిడి అనిత అన్నారు. మంగళవారం నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా అనంతారంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాదిల నాగార్జున, వెంకటయ్య, పసుపులేటి వెంకన్న, మామిడి అంజయ్య, సంజీవరెడ్డి, జాని, ప్రభాకర్, లింగయ్య, కాంతాచారి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

మోతె : బుర్కచర్ల గ్రామ మాజీ సర్పంచ్ దాచపల్లి కరుణసాగర్‌రెడ్డి (65) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ ముప్పాని ఆశ, జెడ్పీటీసీ పుల్లారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీపీ బానోతు జాన్సీశంకర్, తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : గాజులమల్కాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బెల్లంకొండ శ్రీరాములు మాతృమూర్తి సోమమ్మ (81) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. మంగళవారం ఆమె మృతదేహాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు, కుందూరు వెంకట్‌రెడ్డి, యడ్ల వెంకట్‌రెడ్డి, మండలి పిచ్చయ్య, రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, వరికల్లు శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

ఎట్టకేలకు చేతి పంపుల మరమ్మతు

- జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా పూర్తయిన పనులు
- ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న చేతిపంపులకు మోక్షం

అర్వపల్లి : ఒకప్పుడు తాగునీటిని అందించిన చేతిపంపుల అవసరం మళ్లీ ఏర్పడింది. ప్రస్తుతం మిషన్ భగీరథ సహా రక్షిత మంచినీటి పథకాలు, వాటర్‌ప్లాంట్ల ద్వారా ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. అయితే తాజాగా ఎండలు తీవ్రం కావడం, భూగర్భ జలాలు తగ్గడంతో నీటికొరత మొదలైంది. వర్షాలు పడే వరకు ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే చేతిపంపులకు మరమ్మతులు చేస్తూ వినియోగంలోకి తెస్తున్నారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో ఇలా..

జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామపంచాయతీల నందు 143 చేతిపంపులు ఉన్నాయి. వీటిలో 42



వేల్పుచెర్లలో చేతి పంపును మరుమ్మతు చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

చేతిపంపులకు కాలం తీరిపోయి పూర్తిగా పడావుపడ్డాయి. మిగిలిన 101 చేతిపంపుల్లో ఎక్కువశాతం పనిచేయడం లేదు. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ వేసవిలో 50 చేతిపంపులను మరమ్మతు చేయించారు. శిథిలమైన చేతిపంపులకు కొత్తగా పైపులు వేయడం, చైన్‌లు, హ్యాండిల్స్



జాజిరెడ్డిగూడెంలో కొత్త చేతిపంపు బిగించాక..

మార్చడం వంటి మరమ్మతులు చేసి వినియోగంలోకి తెచ్చారు. మరమ్మతులైన చేతిపంపులను ఆయా గ్రామాల్లో ప్రజలు, బాటసారులు, రైతులు వినియోగించుకుంటున్నారు. కరెంటుపోయిన సమయాల్లో గ్రామాల్లో ఈ చేతిపంపులు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

వినియోగంలోకి తెచ్చాం



మా గ్రామంలోని సెంటర్‌లో ఉన్న చేతిపంపు ముప్పై ఏళ్లుగా వాడుకలో లేదు. అయితే ఈ పంపు పూర్తిగా పాడవగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సుమారు రూ.20వేలు వెచ్చించి కొత్త పనిముట్లు తెచ్చి మరమ్మతులు చేయించారు. చేతిపంపు వినియోగంలోకి వచ్చింది. గ్రామ ప్రజలకు 24గంటలు నీరు అందుబాటులో ఉంటుంది.

– చిక్కుల శేఖర్, వేల్పుచెర్ల

మరమ్మతులు పూర్తి చేశాం



జాజిరెడ్డిగూడెం మండలంలోని అన్ని గ్రామాల్లో చేతిపంపుల మరమ్మతులు పూర్తి చేశాం. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 50 వరకు చేతిపంపులను బాగు చేయించాం. ఎండలు పెరిగిపోవడంతో గ్రామాల్లో నీటి వాడకం పెరిగింది. దీంతో నీటి కొరత తలెత్తకుండా చేతిపంపులకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాం.

– మహేష్, మిషన్ భగీరథ ఏఈ

పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

- కలెక్టర్ ఎస్. వెంకటరావు

భానుపురి : గ్రూప్స్, డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే విలువైన పుస్తకాలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఎస్. వెంకటరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. గ్రంథాలయంలో అందిస్తున్న వసతులపై అడిగి తెలుసుకున్నారు. గ్రూప్స్, డీఎస్సీ పరీక్షల సమయం దగ్గరలో ఉన్నందున విజయావకాలు చేరాలంటే చదువుపై ఎక్కువ దృష్టి సారించాలని సూచించారు. గ్రంథాలయంలో బోర్ అవసరం ఉందని సిబ్బంది తెలపగా ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. గ్రంథాలయాన్ని ఉదయం 8 నుంచే అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రంథాలయాన్ని శుభ్రంగా విద్యార్థులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంచుతున్న గ్రంథాలయ ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సెక్రటరీ సీతారామశాస్త్రి, ఉద్యోగులు రంగారావు, శ్యాంసుందర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరావు

పెన్షనర్లకు సామూహిక జన్మదిన వేడుకలు

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో మే నెలలో జన్మదిన వేడుకలు జరుపుకున్న పెన్షనర్లను సంఘం మండల అధ్యక్షుడు దండా శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వి.రాములు, తాటికొండ శంభయ్య, గులాం హుస్సేన్, బురహానిద్దీన్, హైమావతి, రాఘవరెడ్డి, రాములులను సంఘం సభ్యులు పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్ రెడ్డి, కోశాధికారి జి.సోమయ్య, వి.రాములు, కె.సురేందర్‌రెడ్డి, బి.వీరయ్య, జి.అశోక్, ఏ.నరేందర్‌రెడ్డి, కె.లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సంఘం సభ్యులు

హనుమాన్ జయంతి వేడుకలు ప్రారంభం



కలశస్థాపన పూజలో పాల్గొన్న భక్తులు

భానుపురి : పట్టణంలోని తహసీల్దారు రోడ్డులో గల శ్రీభక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఐదు రోజుల పాటు జరగనున్న హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం కలశస్థాపనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, విశ్వక్సేన పూజ, సుందరకాండ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సుధాకర్ పీవీసీ అధినేతలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా రెండోరోజు ఆంజనేయస్వామికి అష్టోత్తర శతఘటాభిషేకం, సుందర హోమం నిర్వహించనున్నట్లు దేవాలయ ఫౌండర్ సభ్యుడు కొత్త ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాస రెడ్డి, అర్చకులు దరూరి శ్రీరామానుజాచార్యులు, దరూరి శ్రీధరాచార్యులు, దరూరి శ్రీనాథ చార్యులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, భక్తులు పబ్బా రామమూర్తి, జయప్రద, కొత్తా రజని, శ్రీరంగం రాము, మీలా రవి శంకర్ పాల్గొన్నారు.

లింగమంతులస్వామి జాతరలో భక్తుల సందడి

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని గట్టిగల్లు గ్రామంలో జరుగుతున్న లింగమంతుల స్వామి జాతర మూడో రోజు మంగళవారం కొనసాగింది. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మాణిక్యమ్మ వేషధారణ, ఫలహారపు బండ్ల ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. జాతరకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భేరీ వాయిస్తూ భక్తులను ఉత్సాహపరుస్తూ సందడి చేశారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు దామోదర్ రెడ్డిని, వేణారెడ్డిని ఘనంగా సత్కరించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు కందాల వెంకటరెడ్డి, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, శిగ శ్రీనివాస్, అయోధ్య రాములు, కోన రాజు, మార్త వెంకటేష్, సామ సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్‌లో కొనసాగుతున్న జాతర

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల కేంద్రంలో శ్రీ సాడమ్మ–లింగమంతుల జాతర మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా బోనాలతో మహిళలు ఊరేగింపుగా వచ్చి దేవతలకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భేరీ చప్పుళ్లు, ఆట, పాటలతో యాదవులు సందడి చేశారు. దేవాలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది.



ఆత్మకూరులో వేడుకల్లో పాల్గొన్న ఆర్డీఆర్



ఆత్మకూర్ (ఎస్) : వేడుకల్లో పాల్గొన్న భక్తులు



పెన్‌పహాడ్ : జాతరకు తరలివచ్చిన భక్తులు

అనుమతులు లేని స్కూళ్లను రద్దు చేయాలని వినతి

భానుపురి : జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, స్కూల్స్‌ను రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్కూళ్లను సీజ్ చేయాలని మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డీఈఓ అశోక్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాలోని నేరేడుచర్ల, బీబీగూడెం దగ్గర సీబీఎస్ఈ సెంట్రల్ స్కూల్‌కి ఎలాంటి అనుమతి లేకుండా శ్రీ చైతన్య యాజమాన్యం నడిపిస్తోందన్నారు. ప్రతిసారి అనుమతులు లేకుండా శ్రీ చైతన్య విద్యాసంస్థల కొత్త బ్రాంచిలను ప్రారంభిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తెలిపారు. వాటిపై చర్యలు తీసుకోకుంటే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సూరం విజయ్ రెడ్డి, వీరబాబు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిరుమలగిరిలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001–02 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు మంగళవారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రయ్య, పద్మారెడ్డి, దామోదరాచారి, దేవదాస్, సత్యనారాయణ, కృష్ణమూర్తి, శ్రీరాములు, ఆదిల్, మల్లయ్య, జోసఫ్, విద్యార్థులు శాంత, స్రవంతి, మమత, జుబేదా, విజయలక్ష్మి, సుధాకర్, మదనాచారి, లక్ష్మణ్, రమేష్, కృష్ణ, దేవేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నగదు పొందేందుకు గొల్లకురుమల దరఖాస్తులు



దరఖాస్తులను పరిశీలిస్తున్న పశు వైద్యాధికారులు

అర్వపల్లి : రెండో విడత గొర్రెల యూనిట్ల కోసం ఏడాది కిందట తమ వాటా కింద రూ.43,750 చొప్పున డీడీలు చెల్లించిన గొల్లకురుమలు తిరిగి నగదును పొందేందుకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలో రెండో విడతలో 321మంది గొల్ల కురుమలు ప్రభుత్వానికి డీడీలు తీసి పంపారు. వారిలో 99మందికి అప్పట్లో గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. ఇంకా 222 మందికి యూనిట్లు రావాల్సి ఉంది. అయితే ప్రభుత్వం మారడంతో ఈ పథకాన్ని నిలిపివేశారు. డీడీ తీసినా గొర్రెల యూనిట్లు రానివారు తిరిగి తమ డబ్బును పొందేందుకు అర్వపల్లిలోని పశువైద్యశాలలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు 208మంది గొల్ల కురుమలు దరఖాస్తులు చేసుకున్నారని మరో 14మంది చేసుకోవాల్సి ఉందని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి గతంలో వారు చెల్లించిన వాటాధనం సొమ్ము తిరిగి వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని చెప్పారు.

స్నేహితుల కుటుంబాలకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు



నాగారం : వెంపటిలో..

అర్వపల్లి : సోలిపేట గ్రామానికి చెందిన తలారి శంభయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. దీంతో సోలిపేట గ్రామంలోని యూపీఎస్‌లో 1985–86 సంవత్సరం 7వ తరగతి బ్యాచ్‌కు చెందిన అతడి స్నేహితులు విరాళాలు సేకరించి మిత్రుడి కుటుంబానికి రూ.60వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ బ్యాచ్‌లో ఎవరికి ఆపద వచ్చినా వెంటనే ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ర వెంకట్‌రెడ్డి, కర్ర సత్తిరెడ్డి, మారపాక వెంకన్న, చెరుకు నాగభూషణం, చెరుకు మల్లయ్య, చందా లక్ష్మణ్‌బిట్టా, బోడ వెంకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన కొండ రాంమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా 2003–04 టెన్త్ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు మంగళవారం అతడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

విద్యుత్ మరమ్మతు పనుల పరిశీలన



తుంగతుర్తిలోని సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులను పరిశీలిస్తున్న డీఈఈ శ్రీనివాస్

తుంగతుర్తి : మండల కేంద్రంలోని 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో కొనసాగుతున్న మరమ్మతు పనులను డీఈఈ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతులు పూర్తి చేసి రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులను గుర్తించి ముందస్తుగానే విద్యుత్ లైన్‌ల పరిశీలన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఈ డి.శ్రీనివాస్, ఏఈఈ శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నడిగూడెం : గెలుపోటములను సమానంగా తీసుకోవాలని నడిగూడెం ఎస్ఐ జి.అజయ్‌కుమార్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బహుమతుల దాతలు సిరిపురం, నడిగూడెం మాజీ సర్పంచ్‌లు వెంపటి రామారావు, నూనె ఇందిర, పసుపులేటి జనార్దన్, నిర్వాహకులు మొలుగూరి సతీష్, పందిటి వంశీ, నాయకులు మొక్క శ్రీను, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు



నూతనకల్‌లో..

ఆత్మకూర్(ఎస్) : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి దివ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు సీడ్స్, పెస్టిసైడ్ షాపులను ఎస్ఐ వై.సైదులుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులు ప్రభుత్వం అనుమతించిన కంపెనీ విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొందరు దళారులు తక్కువ ధరకు వస్తాయని రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తారని, వారి సమాచారం వెంటనే అధికారులకు తెలపాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు అమ్మే వారు తప్పకుండా రికార్డులను రాసి రైతులకు రశీదులు ఇవ్వాలన్నారు.

నూతనకల్ : రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులనే విక్రయించాలని తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకుడు భూక్య జగ్గునాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను పరిశీలించి మాట్లాడారు. ప్రతి షాపు యజమాని స్టాక్ బుక్‌లో వివరాలను పొందుపర్చాలని అన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకొని షాపులను సీజ్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ జానయ్య, దుకాణ యజమానులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

మునగాల : హనుమాన్ జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని మునగాల మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో మంగళవారం రాత్రి సుందరకాండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన హనుమాన్ భక్తుడు నల్లపాటి శ్రీనివాస్ –ప్రమీల దంపతుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ కమిటీ చైర్మన్ తూముల వీరస్వామి, కార్యదర్శి గంధం అంజయ్య, కోశాధికారి మీసేవ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు చేయూత

కోదాడరూరల్ : ఆపదలో ఉన్న ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూత అందించాలని ఫొటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కోదాడ పట్టణం, మండలంలోని దోరకుంటకు చెందిన ఇద్దరు ఫొటోగ్రాఫర్లు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారికి మంగళవారం కుటుంబ భరోసా నిధి నుంచి రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కుంకుంట్ల లాలు, కోదాడ అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, గొట్టం రవి, నగేష్, ఉపేందర్, సప్తగిరి, వాసు, శ్రీరామ్, శ్రీను, హరీష్, రమేష్, అహ్మద్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న రాపర్తి శ్రీనివాస్‌గౌడ్

యాగన్న ఆశయ సాధనకు కృషి చేయాలి



యాగన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు పోలెబోయిన యాగన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్ కోరారు. సోమవారం రాత్రి జాజిరెడ్డిగూడెంలో పోలెబోయిన యాగన్న 3వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా యాగన్న పేరున రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించారు. స్థూపం వద్ద జెండా ఎగరవేశారు. న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ నాయకుడు పోలెబోయిన లింగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, సంపెట కాశయ్య, సంజీవ్ పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గల అభయాంజనేయస్వామి మందిరంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దాతలు వల్లభనేని కోటేశ్వరరావు, సీతమ్మ, వీరయ్య, పద్మావతి, కార్తీక్, సైదారావు, రాజారావు, రాజకుమారి, రంగారావు, పార్వతి, కమిటీ అధ్యక్షులు జుకూరి అంజయ్య పాల్గొన్నారు.